# స్వాహా

## విహారి

సీరియల్ లైట్లు వెలిగిపోతున్నాయి. గేటునిండా అవే, రకరకాలు, "వెల్‌కమ్" బోర్డు; రామ రావణ యుద్ధం; మార్కండేయుడు, శివలింగం, యముడు, నక్షత్రం - స్వస్తిక్ - సర్కిల్ ఒకేసారి అన్నీ వింత వింత ఆకృతుల్ని వెదజల్లుతున్నాయి.

గేటుకి అటూ, ఇటూ రెండు వరుసల్లో నాలుగు గజాలకొక ట్యూబ్‌లైట్ చొప్పున 24 ట్యూబ్‌లైట్లు- వసారాదాకా- బారులుతీరిన ప్రశ్నార్థకాల్లా నిలబడిఉన్నాయి. వాటిని ఒకదానితో ఒకటి కలుపుతూ చిన్న లైట్ల తోరణాలు. వీటన్నిటి నడుమా రంగుకాగితాల తోరణాలు. కాగితపు బుట్టలూ. మామిడి మండలూ. బెలూన్ల గుత్తులూ!

టౌనుహాలు- కళవారి మిడిసిపాటుని ప్రదర్శిస్తోంది.

ఒక సాహిత్యసంస్థ తన పుట్టిన రోజుని జరుపుకుంటోంది!

నలుగురు తారలూ, ఒక వి ఐ పీ, మరో నలుగురు హోదాగల కవులూ వస్తున్నారు.

జనం హడావిడీ; జనాన్ని అదుపుచేసే జనం హడావిడీ. ఏపనీలేని జనం బరాభరీ— అన్నీ అవక్ర పరాక్రమంతో సాగిపోతున్నాయి. కార్లు, జీపులూ తమరొద తాము చేసిపోతున్నాయి.

"సాహిత్యసమావేశాలలో తొంభైశాతం ప్రేక్షకులూ, పదిశాతం శ్రోతలు" ఎవరో చెప్పుకుని నవ్వుకుంటున్నారు.

టౌన్‌హాలుకు ఎదురుగా రోడ్డుకు ఆవలి వైపు ఓ డాబావుంది. దానిముందు ఓ షామియానా వెలిసింది. దానిక్రింద ఓ పాతిక ముప్పై కుర్చీలూ వున్నాయి.

డాబా యింట్లో దీపాల కాంతిలో పండగ పరిమళాలు పసుపుతుని వున్నాయి. పట్టుచీరల రెపరెపలు. పసుపు పిల్లల కలకలలూ. పసుగులూ- సంబరం మంచి పసందుగా కనిపిస్తోంది.



డాబాయిల్లు - మధ్యతరగతి మిథ్యా గౌరవాన్ని కాపాడుతోంది.

ఆ యింటి వారమ్మాయి పెద్దమనిషి అయిందట. ఇవాళ "ఫంక్షన్" ఏర్పాటు చేసుకున్నారు.

ఇక్కడ మైక్ సెట్ తన పనికి ఉపక్రమించింది. మొట్టమొదటి పాట — "మూర దేశమేగెదవో పెండ్లికూతురా!" ఘంటసాల పాడుతున్నాడు!

టౌన్‌హాలులో మైక్‌సెట్ తన ఆధిక్యతని నిలుపుకోవాలని గొంతు సవరించుకుంది.

డాబాయింట్లో రెండోపాట—'కీచుకీచు...' 'కీచు కీచు....' 'కీచు కీచు'....ర్ర్....ర్ర్.....చ్....చ్....చ.....చు....చ్చు....ర్ర్.... చ్చ్....చ్చ్........చ్చు....ర్ర్‌లో పడింది. మరుక్షణంలో సర్దుకుని 'పిట్ట....' అంది. అంతలో రికార్డుకి మళ్ళీ నొప్పులు బయల్దేరినై. "ట్ట... ట్ట్....ట్ట్....ట్ట.... ర్ర్....ర్....." "పిట్ట....పిట్ట...."

టౌన్‌హాల్లో పాట— పల్లవి "రిపీట్" అవుతూ "అహ ఓహో..!" అంటోంది.

కొందరు ఉత్సాహవంతులు ఈలలు శృతి చేశారు. నవ్వులు.... కేరింతలు!

భుజాలమీది చేతులు పక్కకిజారి చప్పట్లు చరుస్తున్నాయి.

రసస్ఫూర్తి కలిగిస్తూ— ఒక అరగంట గడిచింది!

టౌన్‌హాల్ మైక్ గొంతు సవరించుకో సాగింది. "హలో.... హలో.... మైక్ టెస్టింగ్, ఒన్ - టూ - త్రీ".... ఇత్యాది భజన — పది నిమిషాలు.

కార్లు నిమ్మళంగా ఆవరణలో కొచ్చి, స్పీడు పెంచుకుని లోపలి మెట్లదాకా పరుగెత్తి, అక్కడ పక్కకు తిరిగి, ఒక దాని వెంట ఒకటి "సర్ర"న ఆగినై.

"ఛీఫ్ గెస్ట్"లు దిగేరు.

పూలదండలు, ఫ్లాష్ క్లిక్‌లు- పరంపరగా మెరిసి వెలిగినై.

స్టేజీ సర్దుకుంది. మైక్‌లో ఆహ్వానం అయింది.

దండలూ, క్లిక్‌లూ మరోసారి — పునః పునః గా—తమలోతాము కబుర్లాడుకున్నాయి.

డాబాయింట్లో మైక్ "వందనం....అభివందనం" అన సాగింది.

ఇంతలో ఒకరు హడావిడిగా టౌన్‌హాల్లో

నుంచి బయటికొచ్చి యింకొకరి చెవిలో ఏదోచెప్పి వెళ్ళిపోయారు.

ఆ ఇంకొకరు కాళ్ళలో కరంట్‌ని ప్రవహింపజేసుకుంటూ డాబా యింట్లోకి పరిగెత్తుకొచ్చాడు. యజమాని ఎవరని ఆచూకీ తీశాడు. 'ఒకరు' తనకు అందించిన సమాచారాన్ని చాలా సీరియస్‌గా చెప్పేడు—సదరు యజమానికి.

క్షణం తర్వాత మైక్ మూతబడింది.

టౌన్‌హాల్లో మైక్ తన ఆడంబరాన్ని మరింతగా విజృంభించుకుంది.

వేదఘోష ప్రారంభమైంది. కుల వ్యవస్థకి గోరీ కట్టాలని చాటిచెప్పిన స్వర్ణోత్సవ పాత్రని ధరించిన నటుడికి సన్మానం మొదలైంది ! !

అదే సినిమాలో "మీ ఆడంబరాలన్నీ కూకటివ్రేళ్ళతో కూలద్రోయబడే రోజు ఇంకా ఎంతో దూరంలో లేదు", వంటి డైలాగులు చెప్పి జనం చేత చప్పట్లు కొట్టించుకున్న మరోతార —"అచలశ్రీ"— ఆ నటుడికి కనకాభిషేకం చేయసాగింది. నలభై వొక్కసారి ఫ్లాష్‌లు వెలిగినై— ఆ సీనులో !

స్టేజీ మీద చాలామంది ఆనందబాష్పాలు చెమర్చారు ! !

కళ గురించీ, సాహిత్యం గురించీ, కళాపోషణ గురించీ— ఉపన్యాస పరంపర సాగిపోయింది.

సాహిత్య సంస్థ తాలూకు కార్యదర్శి నివేదిక చదువుతున్నాడు. శ్రోతల్లో కలకలం, ఈలలూ, పిల్లికూతలూ, 'అచలశ్రీ' గారు మాట్లాడాలని అరుపులు !

"అచలశ్రీ" నిలబడ్డారు. "నాకు జనాన్ని చూస్తే కళ్ళు తిరుగుతై" అంది ఆమె.

"వాంతులౌతాయా ?" అని ఎవరో అరిచారు.

ఆమెకు కోపం వచ్చింది. పళ్ళు కొరుక్కుని, పెదవులు బిగబట్టి, చేతులువూపి, కాళ్ళ స్లిప్పర్స్‌తో నేలని తన్ని — ఠక్కున కూర్చుంది.

జనం ఆనంద సముద్రంలో ఈదులాడుతున్నారు.

వి. ఐ. పి. కవిగారి ప్రసంగం మొదలైంది. వారు "ఓం"తో ప్రారంభించి, గురజాడ, వేమనల మీదుగా నడిచి, శ్రీశ్రీతో కరచాలనం చేస్తున్నట్లుగా సాగించి, స్టేజీ మీదవున్న మాటల రచయితనీ, పాటల రచయితనీ పలకరించి—ఒకడు సూర్యుడూ, మరొకడు చంద్రుడూ అంటూ సెలవు తీసుకున్నారు.

కలక్షన్ కోసం వేసిన ప్రత్యేక సంచికను మరో ప్రత్యేక అతిథి విడుదల చేశారు.


జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



జలుబును పోగొట్టుకోవచ్చు

ముక్కు కారడం, ముక్కు దిబ్బెడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-64-232 TL




వారి ప్రసంగం మొదలైంది. జనం కూడా తమ స్వరాల్ని కొంచెం తగ్గించారు.

డాబా ఇంట్లో మైక్ కొంచెం "పొజిషన్" మార్చుకుని రికార్డ్లని విడుదల చేయసాగింది.

టౌన్ హాలుకి కుడివైపు ప్రహరీ గోడ వుంది. దాని మీదనుంచి ప్రక్కగా పారుతున్న మురుగుకాల్వ గట్టుమీదకి ఓ గుడిసె జార్చి వుంది.

ఇప్పుడు ఆ గుడిసెలో ఉన్నట్టుండి కలకలం బయల్దేరింది.

ఆగుడిసెకీ ఆ ఇంట్లో వుండేఆడదానికీ– యజమాని మాంఛి మందు మీదున్నాడు. పెళ్ళాన్ని చావ బాదేస్తున్నాడు.

అచలశ్రీ వయస్సుండి అవ్వలా తయారైన సదరు పెళ్ళాం "వాడ్ని" నానా బూతులూ తిడుతూ వాడి దెబ్బలు తనకు మరింతగా తగిలేటట్టు అందుబాటులోకి వెళ్తోంది. మధ్య మధ్యలో ఏడుస్తోంది. పెడబొబ్బలూ పెడుతోంది.

వాళ్ళ గారాలకూన — ఆరో ఏడున్న ఆరో సంతానం ఏడుపు మొహంతో - తల్లి కొంగు పట్టుకుని లాగుతూ "ఆకలవుతా వుందే" అని వెంటబడింది.

ఆ పిల్ల కళ్ళల్లో నీళ్ళు పేరుకుని పోయినై.

"ఛీ.... దరిద్రపు ముండా. ఆకలో ఆకలో అంటా ఏడిస్తే నేనెక్కడ తెచ్చేది. ఎట్టా సచ్చేది. నీళ్ళు తాగి ఆమూల చావు." అని నాలుగిచ్చుకుంది.

పిల్లది - ఆరున్నొక్క రాగం ఆరంభించింది!

డాబా ఇంట్లో వర్షన మొదలౌతుంటే 'మైక్'— "శంకరాభరణమూ" ఎత్తుకుంది!!

టౌన్ హాల్లో సంబరం లలిత సంగీత కచ్చేరీలోకి ప్రవేశించిందిప్పుడు. "శివరంజనీ...." మొదలైంది !!

పిల్లది ఆలాపిస్తున్న "కుండలో నీళ్ళు కూడా లెయ్యే" అన్న "ముఖారి" వీటన్నిటి మధ్యా పెగిలి రాలేదు !!

"ఈ పుస్తకం చదివి ఇవ్వు. బాగుంటుంది" అని తన చేతిలో పుస్తకాన్ని నాకిచ్చి వెళ్ళిపోయాడు నా మిత్రుడు.

అది వొక ఉర్దూ నవల.

పేరు చూశాను— "ఔర్ ఇన్సాన్ మర్ గయా !"

అఖిలాంధ్ర పాఠకుల్ని అలరిస్తోన్న
శ్రీ శ్రీనివాసా వారి ప్రచురణలు!

★ వాదిరెడ్డి సులోచన
చిగురాకులలో చిలకమ్మ రూ.15/-

★ వాసిరెడ్డి సీతాదేవి
విషకన్య ...............రూ.18/-
తొలికిన స్వప్నం........ రూ.13/-
శాకుంతలం .............రూ.11/-

★ ఆర్. సంధ్యాదేవి
రత్న సంకెళ్ళు ............రూ.11/-
ప్రియవాదిక ..............రూ.9/-

★ గిరిజశ్రీ భగవాన్
ప్రేమికులారా జిందాబాద్.....రూ.15/-

★ సి. ఆనందారామం
జాగృతి ..................రూ.15/-

★ కె. రామలక్ష్మి.
కొత్తపొద్దు ...............రూ.13/-

వెంటనే చదవండి!
నేడే అడగండి!

శ్రీ శ్రీనివాస పబ్లికేషన్స్ ఎ.టి. అగ్రహారం గుంటూరు-522004

Bachi
Rajaads.